News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :312 | ఖమ్మం | గురువారం, డిసెంబర్ 26, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ దైవ వాక్యాన్ని అందించారు. వందేండ్ల మహా దేవాలయంలో ప్రతిష్ట మహోత్సవం జరుపుకుంటున్నందుకు అందరం ధన్యులమని తెలిపారు. దివ్యమైన ఈ మహా దేవాలయంలో 1924 డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు జరిగాయని చెప్పారు. తాజాగా వందేండ్ల వేడుకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో అందరం భాగస్వామ్యులు అయినందుకు ధన్యులమని వివరాలు 2లో..

## ఒప్పందాల్లో ఉల్లంఘనల గుర్తింపు

- ఫార్ములా-ఈ రేస్ కేసు దర్యాప్తులో ఏసీబీ దూకుడు
- ఐఏఎస్ అధికారి దానకిశోర్ నుంచి కీలక వివరాల సేకరణ
- తొలుత బీఎల్ఎన్‌రెడ్డి, అర్వింద్‌కుమార్‌లకు నోటీసులిచ్చే అవకాశం



ఫార్ములా-ఈ రేస్ కేసులో దర్యాప్తును అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ముమ్మరం చేసింది. తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా-ఈ ఆపరేషన్స్ లిమిటెడ్(ఎఫ్ఈవో)ల మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటుచేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు ఎంఏయూడీ(పురపాలక శాఖ) ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నుంచి పలు విడతలుగా సమాచారం సేకరించింది. ఏసీబీ.. మంగళవారం కూడా దానకిశోర్ నుంచి సుమారు ఏడు గంటలపాటు వివరాలను తీసుకుంది. వాటి ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్లే పనిలో నిమగ్నమైంది. ఈ సమాచారాన్ని విశ్లేషించిన అనంతరం తొలుత హెచ్ఎండీఏ విశ్రాంత చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్‌రెడ్డి, ఎంఏయూడీ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌లకు నోటీసులు ఇచ్చి, విచారించనున్నట్లు తెలిసింది. వారి వాంగ్మూలాల సేకరణ

వివరాలు 2లో..

## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కింది



- మహిళలను ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని విమర్శ
- ఆడబిడ్డకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.30 వేలు బాకీ పడిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ఏడాది పాలనలో నేరాలు 40 శాతం పెరిగాయని విమర్శ

వివరాలు 2లో..



# ఉపాధి హామీకి మెదక్ చర్చియే స్ఫూర్తి

## వందేండ్ల కిందే పనికి ఆహార పథకం

### క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్

ఇందిరమ్మ ఇండ్లలో దళిత క్రిస్టియన్లు, గిరిజనులకు ప్రాధాన్యం

చర్చి నిర్వహణ కోసం రూ.30 కోట్లు

మాది పేద ప్రజల ప్రభుత్వం

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తం


మెదక్‌లో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

మెదక్: సీఎం రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాలో పర్యటించారు. మెదక్ చర్చ్‌ను సీఎం, మంత్రులు సందర్శించారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చ్ లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో సీఎం, మంత్రులు పాల్గొన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చ్ ఆవరణలో అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించారు. వందేళ్ల చరిత్ర ఉన్న మెదక్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని సీఎం రేవంత్ చెప్పారు.

## 'పల్లె పండుగ'లో మన్యం గ్రామాలకు రోడ్లు.. డిప్యూటీ సీఎంవో ట్వీట్

పల్లె పండుగ పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఊరూవాడా సీసీ రోడ్లు, తారు రోడ్లు, కాలువల నిర్మాణం చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో చేపట్టిన రోడ్ల నిర్మాణం ఫొటోలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆఫీస్ ఎక్స్ లో పోస్ట్ చేసింది. వైసీపీ పాలనలో అధ్వాన్నంగా తయారైన రోడ్ల వల్ల వివరాలు 2లో..



## శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్లు ఇస్తున్నాం



- సంధ్య థియేటర్ ఘటనలో గాయపడ్డ శ్రీతేజ్ ను పరామర్శించిన అల్లు అరవింద్, దిల్ రాజు, సుకుమార్
- శ్రీతేజ్ కోలుకుంటున్నాడన్న అల్లు అరవింద్
- రూ. 2 కోట్ల చెక్కులను దిల్ రాజుకు అందించిన అల్లు అరవింద్

వివరాలు 2లో..

## కొరియోగ్రాఫర్ జానీకి షాక్.. ఛార్జిషీటు దాఖలు చేసిన పోలీసులు

- జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని నిర్ధారించిన పోలీసులు వివరాలు 2లో..
- జానీ మాస్టర్ కేసులో కీలక మలుపు
- లైంగిక వేధింపులు నిజమేనంటూ ఛార్జ్ షీట్ దాఖలు చేసిన పోలీసులు
- ప్రస్తుతం బెయిల్ పై ఉన్న జానీ మాస్టర్



## సంక్రాంతి తర్వాత ప్రత్యక్షంగా ప్రజల్లోకి వెళ్తా

- అన్ని జిల్లాల్లో పర్యటిస్తానన్న జగన్
- 2027లో జమిలీ ఎన్నికలు వస్తాయని అంటున్నారని వ్యాఖ్య వివరాలు 2లో..
- చంద్రబాబులో భయం పెరిగిపోతోందని ఎద్దేవా



## ఫైబర్ నెట్ నుంచి 410 మంది వైసీపీ నేతల సహాయకులు, డ్రైవర్ల తొలగింపు!

- నోటీసులు పంపిన ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి
- వైసీపీ నేతలు తమ ఇళ్లలో వారిని పనివారుగా ఉపయోగించుకున్నారని ఆరోపణ వివరాలు 2లో..
- ఫైబర్‌నెట్‌ను ప్రక్షాళన చేస్తున్నట్లు వెల్లడి
- సంస్థ నుంచి చెల్లించిన రూ. 1.5 కోట్లు వెనక్కి ఇవ్వాలని ఆర్జీవీకి నోటీసులు పంపినట్టు చెప్పిన జీవీరెడ్డి



వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫైబర్ నెట్‌లో నియమించుకున్న 410 మందిని తొలగిస్తున్న ట్టు ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. వీరిలో చాలా మందికి సరైన అర్హతలు కూడా లేవని పేర్కొన్నారు. వీరిని తొలగించడం వెనక ఎలాంటి ప్రతీకారం లేదని, కాబట్టి ఎలాంటి అపోహలు వద్దని మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. వైసీపీ నేతల ఆదేశాలతోనే వీరి నియామకాలు జరిగాయని, ఇప్పుడీ సంస్థను ప్రక్షాళన చేయడంలో భాగంగానే

# ఉపాధి హామీకి మెదక్ చర్చియే స్ఫూర్తి

- మొదటి పేజి తరువాయి

పీసీసీ చీఫ్ గా ఇక్కడికి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని చెప్పానని, అన్నట్టుగానే రాష్ట్రంలో ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని సీఎం గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో ఎక్కువ మంది దళిత క్రైస్తవులే ఉన్నారని సీఎం రేవంత్ వెల్లడించారు.

వందేళ్ల క్రితం కరువుకాటకాలు నిర్మూలించడానికి మెదక్ చర్చ్ నిర్మించారని, పనికి ఆహార పథకానికి మెదక్ చర్చ్ నిర్మాణం స్ఫూర్తి అని సీఎం చెప్పారు. వచ్చే ఏడాది మళ్లీ ఈ చర్చికి వస్తానని, తమ ప్రజా ప్రభుత్వాన్ని దీవించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఒప్పందాల్లో ఉల్లంఘనల గుర్తింపు

- మొదటి పేజి తరువాయి

అనంతరమే కేటీఆర్‌ను ప్రశ్నించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**ప్రాథమిక దర్యాప్తులోనే ముందడుగు!**

ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా... ఒప్పందంలో చోటుచేసుకున్న పలు కీలక ఉల్లంఘనలను ఏసీబీ ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. వీటి కేంద్రంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం అవి ఇలా ఉన్నాయి...

హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్‌ను నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వానికి, లండన్ ఎఫ్‌ఈవోల మధ్య 2022 జనవరిలోనే ఒప్పందం కుదిరిందని, సంబంధిత దస్త్రం ఎంఏయూడీలో ఇప్పుడు అందుబాటులో లేదని గుర్తించినట్లు సమాచారం. అదే ఏడాది జులై 11న జారీ చేసిన జీవోలో మాత్రం లెటర్ ఆఫ్ ఇంటెంట్ గురించిన ప్రస్తావన ఉన్నట్లు వెల్లడైంది. రేసు నిర్వహణకు సంబంధించిన అధికారిక ఒప్పందంపై సంతకం చేయడానికి ముందే... ఆ జీవో ఆధారంగా మున్సిపల్ శాఖ అప్పటి మంత్రి కేటీఆర్ అధ్యక్షతన నాటి ప్రభుత్వం మేనేజింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తేలింది. 2022 అక్టోబరు 25న హైదరాబాద్‌లో 9, 10, 11, 12 సీజన్‌లలో ఫార్ములా-ఈ రేస్‌లను నిర్వహించేందుకు ఎంఏయూడీ, ఎఫ్‌ఈవో, ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య త్రైపాక్షిక(మొదటి) ఒప్పందం కుదిరింది. దీన్ని కుదుర్చుకునేటప్పుడు, సీజన్-9 కోసం నిధులను ఖర్చు చేయడానికి అర్వింద్‌కుమార్... ప్రభుత్వంలోని కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం తీసుకోలేదని, ప్రభుత్వమూ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని గుర్తించినట్లు సమాచారం.

మొదటి ఒప్పందం ప్రకారం... ఈ ఏడాది ఫిబ్రవరిలో జరగాల్సిన సీజన్-10 రేస్ కోసం ఏస్ నెక్ట్స్‌జెన్ స్పాన్సర్‌గా ఎఫ్‌ఈవోకు రుసుం చెల్లించాలి. దీనిలో భాగంగా 2023 మే నాటికి మొదటి వాయిదాగా 50% సొమ్ము చెల్లించాల్సి ఉంది. కానీ, ఏస్ నెక్ట్స్‌జెన్ రుసుంను చెల్లించనందున 2023 సెప్టెంబరులో ఎఫ్‌ఈవో ప్రతినిధులు, మున్సిపల్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. రుసుం చెల్లించే బాధ్యతను ప్రభుత్వమే చేపట్టే అంశంపై చర్చించారని, ఆ ప్రతిపాదనకు ప్రభుత్వం అనధికారికంగా అంగీకరించినట్లు గుర్తించారు. ఆ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ఉంటారని అనుమానిస్తున్నారు. రేస్‌ల నిర్వహణ నిమిత్తం రూ.160 కోట్లకు పరిపాలన అనుమతి కోసం అర్వింద్‌కుమార్ 2023 సెప్టెంబరు 27న నోట్ ఫైల్ సిద్ధం చేశారు. మొదటి వాయిదా చెల్లింపు అభ్యర్థనతో హెచ్‌ఎండీఏ రూపొందించిన నోట్ ఫైల్‌ను అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదించారు. అయితే దాన్ని ఆమోదించే విషయంలో మున్సిపల్ శాఖకు పంపించలేదని గుర్తించారు. అలాగే కాంపిటెంట్ అథారిటీ, ఆర్థిక శాఖల నుంచి అనుమతి పొందలేదని వెల్లడైంది.

హెచ్‌ఎండీఏ ప్రతిపాదిత ఫైల్ ఆధారంగా రూ.160 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసే అధికారం మంత్రికి లేదని గుర్తించారు. మంత్రి హెచ్‌ఎండీఏకు వైస్‌ఛైర్మన్ మాత్రమే. దానికి ఛైర్మన్ సీఎం అయినా ఆయన నుంచి అనుమతి తీసుకోలేదని సమాచారం. రూ.10 కోట్ల వరకే హెచ్‌ఎండీఏ మంజూరు చేయగలదు. అంతకంటే మించితే ఆర్థికశాఖ క్లియరెన్స్ పొందాలి. అనంతరం ప్రభుత్వ అనుమతితోనే చెల్లింపులు జరపాలి. కానీ అనుమతులేవీ లేకుండానే గ్రేట్ బ్రిటన్ పౌండ్ల రూపంలో 2023 అక్టోబరు 3న రూ.23 కోట్లు, అదేనెల 11న రూ.23 కోట్లు చెల్లించేందుకు ప్రొసీడింగ్స్ ఇచ్చారు. రెండూ కలిపి మొత్తం రూ. 46 కోట్లను 11వ తేదీనే ఎఫ్‌ఈవో ఖాతాకు బదిలీ చేశారు. ఇందులో ఆర్‌బీఐ నిబంధనలకు విరుద్ధంగా.. పన్ను మినహాయింపు(టీడీఎస్) చేయకుండా, మొత్తం సొమ్మును చెల్లించారని గుర్తించినట్లు తెలిసింది.

**కీలకం కానున్న బ్యాంకు అధికారుల వాంగ్మూలం**

లండన్‌లోని ఎఫ్‌ఈవో సంస్థ ఖాతాకు రూ.46 కోట్ల విలువైన గ్రేట్ బ్రిటన్ పౌండ్లను హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఐవోబీ బ్రాంచి నుంచి పంపించారు. ఈ క్రమంలో నగదు బదిలీకి సంబంధించి బ్యాంకులో ఎలాంటి పత్రాలను సమర్పించారనేది కీలకంగా మారింది. ప్రభుత్వ శాఖకు సంబంధించిన బ్యాంకు ఖాతా నుంచి భారీ మొత్తంలో నగదు బదిలీ చేస్తే అందుకు అవసరమైన ఒప్పందం ప్రతిని సమర్పించాల్సి ఉంటుంది. కానీ, ఎలాంటి అగ్రిమెంట్ ప్రతి లేకుండానే నగదు బదిలీకి ప్రయత్నించగా... బ్యాంకు అధికారులు తొలుత తిరస్కరించినట్లు ఏసీబీ ప్రాథమికంగాగుర్తించినట్లు సమాచారం. అయితే, వారిపై ఒత్తిడి చేశారని, సంబంధంలేని జీవోను ఒప్పందపత్రంగా చూపించి, నగదును బదిలీ చేయించారని అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో బ్యాంకు అధికారుల వాంగ్మూలం సేకరించడంపై ఏసీబీ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

# సంక్రాంతి తర్వాత ప్రత్యక్షంగా ప్రజల్లోకి వెళ్తా

ప్రజల కోసం ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని వైసీపీ శ్రేణులకు ఆ పార్టీ అధినేత జగన్ పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత తాను ప్రత్యక్షంగా ప్రజల్లోకి వెళుతున్నానని... అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని చెప్పారు. మనం ఇంత త్వరగా ప్రజల్లోకి వెళ్లాల్సి వస్తుందని తాను అనుకోలేదని తెలిపారు. చంద్రబాబు పాలన బాదుడే బాదుడులా ఉందని... సూపర్ సిక్స్ లేదు, సూపర్ సెవెన్ లేదని... అందుకే మనం పోరుబాట పట్టాల్సి వస్తోందని చెప్పారు. ఇప్పటికే రైతుల కోసం ధర్నా చేశామని... ఈ నెల 27న కరెంట్ బిల్లులపై మరోసారి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. 2027లో జమిలి ఎన్నికలు అంటున్నారని... దీంతో నెలలు గడిచే కొద్దీ చంద్రబాబులో భయం పెరిగిపోతోందని జగన్ అన్నారు. మనం మాత్రం రెట్టించిన ఉత్సాహంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. దేశ చరిత్రలో ఎవరూ చేయని మంచి పనులను మన ప్రభుత్వ హయాంలో చేశామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని చెప్పారు.

## నేడు సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

గురువారం ఉదయం 10 గంటలకు టాలీ వుడ్ ప్రముఖులు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డితో సమావే శం కానున్నారు. టాలీవుడ్ డైరెక్టర్లు, నిర్మాత లు అందరం కలిసి రేపు ముఖ్యమం త్రిని కలుస్తామని దిల్ రాజు వెల్లడించారు. సీఎంతో భేటీపై హీరోలు, దర్శకనిర్మాతలకు దిల్ రాజు సమాచారం ఇస్తున్నారు. కాగా, ఈ సమావేశంలో
తాజా పరిణామాలు, చిత్ర పరిశ్రమ అభివృద్ధిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు అల్లు అరవింద్, మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు వెళ్లి కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్‌ను దిల్ రాజు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇక అల్లు అర్జున్, సుకుమార్, మైత్రీ మూవీ మేకర్స్ కలిసి రేవతి కుటుంబానికి రూ.2కోట్ల సాయం ప్రకటించిన విషయం తెలిసిందే.

## సినిమా ఇండస్ట్రీ ఏపీకి వెళ్తే తెలంగాణకు నష్టం

అసెంబ్లీ సమావేశాల్లో అల్లు అర్జున్ ఇష్యూ చర్చించాల్సిన అవసరం లేదన్నారు బండి సంజయ్. దీని వెనక మతలబేంటో సీఎం రేవంత్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సినీ ఇండస్ట్రీ ఏపీకి తరలివెళ్ళాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నా రన్నారు. రాష్ట్రానికి నష్టం జరిగేలా అధికారంలోని కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంద న్నారు.
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బీజేపీ జాతీయ అధ్యక్షుడైతే సంతోషిస్తానన్నారు బండి సంజయ్. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీయే అడుగడుగునా అవమానించిందన్నారు.. కేంద్రమంత్రి బండి సంజయ్. కాంగ్రెస్ చేసిన పాపం పోవాలంటే కొత్తగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని.. సీఎం రేవంత్ దర్శించుకోవాలన్నారు. అలాగే విపక్ష నేత రాహుల్ గాంధీ పంచతీర్థాలు తిరగాలన్నారు. అలాచేస్తే కాంగ్రెస్ పాపం కొంతయినా పోతుందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజల సొమ్ముతోనే మాజీ సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా మీరు కూడా అనుమతి ఇవ్వకండి..

సీఎం చంద్రబాబు నాయుడుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ రాశారు. ఎట్టిపరిస్థితుల్లో పెద్ద హీరోల సినిమాలకు టికెట్ల రేట్లు పెంచడం కానీ, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడం కానీ చేయొద్దని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా టికెట్ల రేట్ల పెంపునకు, బెనిఫిట్ షోలకు పర్మిషన్ ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేయాలని చంద్రబాబును ఆయన కోరారు.
సంధ్య థియేటర్ ఘటనతో తెలంగాణ సర్కార్ మేల్కొందని రామకృష్ణ అన్నారు. ఆ రాష్ట్రంలో ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వబోమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరహానే ఏపీలో కూడా స్పెషల్ షోలు, టికెట్ రేట్ల పెంపును అనుమతించేది లేదని కూటమి ప్రభుత్వం ప్రకటించాలని రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వాలు అనుమతి ఇస్తుండటంతో నిర్మాణ సంస్థలు పెద్ద హీరోల సినిమాలను భారీ బడ్జెట్లతో తెరకెక్కించి ఆ తర్వాత ప్రేక్షకుల జేబులను గుల్ల చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. సినిమా వాళ్ల ఒత్తిడికి తలొగ్గి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా టికెట్ రేట్ల పెంపునకు, స్పెషల్ షోలకు పర్మిషన్లు ఇవ్వడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని రామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు.

## మా హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తొలగించొద్దు

ఏపీ ఫైబర్ నెట్ నుంచి 410 మంది ఉద్యోగులను తొలగిస్తున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం... ఇప్పుడు ఉద్యోగులను తొలగిస్తోందని దుయ్యబట్టారు. వైసీపీపై కోపం ఉంటే తమతో పోరాడాలని... అంతేకాని తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తొలగించొద్దని అన్నారు.వైసీపీ హయాంలో 30 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని అంబటి చెప్పారు. వాలంటీర్లకు ఉద్యోగాలు తీసేశారని విమర్శించారు. బాదుడే బాదుడు అంటూ తమ ప్రభుత్వాన్ని విమర్శించారని... ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 15,485 కోట్ల విద్యుత్ ఛార్జీలు బాదారని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని గతంలో చెప్పిన టీడీపీ నేతలు... ఇప్పుడు స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని చెప్పారు. అప్పుల కోసం చిప్ప పట్టుకుని తిరుగుతున్నారని... అప్పులతో ప్రభుత్వాన్ని నడిపే స్థితికి వచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఆదాయం పడిపోయిందని అన్నారు. సూపర్ సిక్స్ ఏమయిందని ప్రశ్నించారు.

## శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్లు ఇస్తున్నాం

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందిన సంగతి తెలిసిం దే. తీవ్రంగా గాయపడిన ఆమె కుమారుడు శ్రీతేజ్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి 'పుష్ప-2' టీమ్ భారీగా పరిహారాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చింది. శ్రీతేజ్ ను చూసేందుకు అల్లు అరవింద్, దిల్ రాజు, సుకుమార్ కిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. శ్రీతేజ్ ను, ఆయన తండ్రిని పరామర్శించారు. అనంతరం అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడుతూ... శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్ల పరిహారం ఇస్తున్నట్టు ప్రకటించారు. అల్లు అర్జున్ తరఫున రూ. కోటి, 'పుష్ప-2' నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ. 50 లక్షలు ఇచ్చారని తెలిపారు. శ్రీతేజ్ ఇప్పుడు కోలుకుంటున్నాడని... ఆయనకు వెంటిలేటర్ తీసేశారని వెల్లడించారు. రూ. 2 కోట్లకు చెందిన చెక్కులను దిల్ రాజుకు అందజేశారు.

## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కింది

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ తుంగలో తొక్కిందని బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.
మెదక్ చర్చిని సంప్రదించిన ఆమె అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయన్నారు. మహిళలను ఈ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు.
ప్రతి మహిళకు నెలకు రూ.2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఆ హామీలను నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.30 వేలు బాకీ పడిందన్నారు. పద్దెనిమిదేళ్లు నిండిన ఆడపిల్లలకు ఇస్తామన్న స్కూటీ ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో నేరాలు 40 శాతం పెరిగాయన్నారు.
ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే మహిళలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. హామీలపై మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తారన్నారు. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దని డిమాండ్ చేశారు. మొక్కజొన్నలు కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలకు మద్దతు ధర పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇప్పటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి రేషన్ బియ్యం ఇవ్వాలన్నారు.

## కొరియోగ్రాఫర్ జానీకి షాక్.. ఛార్జిషీటు దాఖలు చేసిన పోలీసులు

కొరియోగ్రాఫర్ జానీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈవెంట్స్ పేరుతో దూర ప్రాంతాలకు తీసుకువెళ్లి.. బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. ఈ మేరకు జానీ మాస్టర్ పై ఛార్జిషీట్ దాఖలు చేశారు. కొరియోగ్రాఫర్ జానీ అలియాస్ షేక్ జానీ భాషాపై రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో వేధింపుల కేసు నమోదైన విషయం తెలిసిందే. జానీ మాస్టర్‌అసిస్టెంట్ డ్యాన్సర్.. జానీ అత్యాచారంతో
పాటు తనను శారీరకంగా.. మానసికంగా వేధించాడని ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదయ్యాయి. కొరియోగ్రాఫర్ జానీపై ఇప్పటికే పలు సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. పోక్సో చట్టం కింద కూడా కేసు ఫైనల్ అయ్యింది. మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ ను.. మైనర్ గా ఉన్నప్పటి నుంచే లైంగిక వేధింపులకు గురి చేసినట్లు.. బాధితురాలు కంప్లయింట్ చేసింది. దీంతో జానీపై అత్యాచారం, పోక్సో చట్టాల కింద కేసులు నమోదు చేశారు నార్సింగ్ పోలీసులు. ఇప్పటికే బాధితురాలిని రహస్యంగా విచారించి.. అన్ని ఆధారాలు సేకరించారు పోలీసులు. సెక్షన్ 376 అత్యాచార కేసుతో పాటు క్రిమినల్ బెదిరింపు (506), గాయపరచడం (323) క్లాజ్ (2) కింద కేసు నమోదు చేశారు.
లైంగిక వేధింపులు, ఆరోపణలో అరెస్టై, బెయిల్ పై విడుదలైన కొరియోగ్రాఫర్ జానీపై పోలీసులు ఛార్జిషీటు దాఖలు చేశారు. బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడినట్లు తేల్చారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- మొదటి పేజి తరువాయి

అన్నారు.ఆసియా ఖండంలోని అతి పెద్దదైన రెండో చారిత్రాత్మక దేవాలయంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ తెలిపారు. మన జీవితంలో ఇది ఒక ఒక మైలు రాయి అని పేర్కొన్నారు. జ్ఞానులు ఏసుక్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. లోక రక్షకుడిగా నన్ను రక్షించడానికి ఏసు వచ్చాడు.. సమస్త మానవాళికి ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని అన్నారు.' బెత్లెహెంలో దావీదు వంశంలో ఏసు జన్మించాడు. ఏసును కలిగిన బిడ్డలు నిస్వార్థంగా ఆలోచించాలి. స్వార్థ లోకంలో ప్రతిది నాది అనే ఆలోచనతో ఉంటున్నారు. ప్రతి ఒక్కరు స్వార్థమైన ప్రార్థనలు చేయాలి. స్వార్థం మరియమ్మలో లేదు. ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ బతకాలి.' అని సూచించారు.

## 'పల్లె పండుగ'లో మన్యం గ్రామాలకు రోడ్లు.. డిప్యూటీ సీఎంవో ట్వీట్

- మొదటి పేజి తరువాయి

ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వం తీరుస్తోందని పేర్కొంది. మన్యం గ్రామాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి రోడ్లు నిర్మిస్తున్నామని వివరించింది. అరకు లోయ నియోజకవర్గంలోని హుకుంపేట మండలంలో గూడ రోడ్డు నుంచి మర్రిపుట్టు మీదుగా సంతబయలు వరకు 2 కి.మీ మేర తారు రోడ్డు నిర్మించినట్లు అధికారులు తెలిపారు.

## ఫైబర్ నెట్ నుంచి 410 మంది వైసీపీ నేతల సహాయకులు, డ్రైవర్ల తొలగింపు!

- మొదటి పేజి తరువాయి

వీరిని తొలగిస్తున్నట్టు తెలిపారు. ఫైబర్ నెట్‌లో నియమితులైన ఉద్యోగులను చాలామంది నాటి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు తమ ఇళ్లలో పనిమనిషులుగా, కారు డ్రైవర్లుగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. వీరికి ఫైబర్ నెట్ నుంచి వేతనాలు చెల్లించారని తెలిపారు. ఫైబర్ నెట్‌ను కాపాడేందుకు కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. మొత్తం 410 మందికి నోటీసులు పంపామని, అవసరాన్ని బట్టి ఉద్యోగులను నియమించుకుంటామని వివరించారు. ఇక, దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు ఫైబర్ నెట్ నుంచి చట్ట విరుద్ధంగా చెల్లించిన రూ. 1.5 కోట్లు వెనక్కి ఇవ్వాలంటూ ఆర్జీవీకి నోటీసులు పంపినట్టు తెలిపారు.

# క్రీస్తు ఆశించిన శాంతియుత లోక నిర్మాణంకోసం కృషి చేద్దాం.

- ప్రజల మధ్య చిచ్చుపెట్టే అసాంఘిక శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.
- చర్చీలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన నేతలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**కొత్తగూడెం: అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని, అయన ఆశించిన లోక నిర్మాణం కోసం అందరూ పాటుపడాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుధవారం కొత్తగూడెం పట్టణం, పరిసర గ్రామాల్లోని సీఎస్ఐ, ఆర్సిఎమ్, బెతానీయ, పెంతికోస్తు తదితర చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో అయన పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్కు కట్ చేసి క్రైస్తవ కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడం కోసమేనని అన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మత సామరస్యాన్ని చాటడం అభినందనీయ మని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్న రాజాకీయ అసాంఘిక శక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు దోహదపడుతున్న చర్చీల అభివృద్ధికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేసేవిదంగా కృషి చేస్తానని తెలిపారు. చర్చీల పాస్టర్ల సంక్షేమకోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చికమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు కంచర్ల జమలయ్య, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు యాకూబ్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ మాజీ ప్రధానమంత్రి వాజ్పాయ్ శతక జయంతి



**సీకే న్యూస్ డిసెంబర్ 25 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మ సాగర్ మండల కేంద్రంలో భారత మాత ముద్దు బిడ్డ , భారత దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి శతక జయంతి వేడుకలు, మండల బీజేవైఎం భారతీయ యువ మోర్చా అధ్యక్షులు గాజా శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు జరిగినాయి. స్థానిక హాస్పిటల్లో పండ్ల పంపిణీ కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ రాష్ట్రస్థాయి నాయకులు చిలుక విజయ్ రావు , బొజ్జ పెల్లి సుభాష్ మండల సభ్యత్వ కమిటీ కన్వీనర్ గాజుల సంపత్ కుమార్ , మాజీ మండల అధ్యక్షులు గంకిడి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి దాసరి సదానందం, శ్రీరాముల విజయ్ ,గంకిడి వెంకట్ రెడ్డి , బిజెపి నాయకులు ఏరుకొండ సాంబరాజు, కార్తీక్,ముప్పారపు శ్రీనివాస్, గాజ కిషన్,చాడనాగరాజు, సాంబరాజు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు జిల్లా కేంద్రంలో సిపిఐ వసంతోత్సవ ప్రదర్శన.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,** భారత కమ్యూనిస్టు పార్టీ వందో ఏట అడుగెడుతున్న సందర్భంగా జిల్లా వ్యాపితంగా గురువారం అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. బుధవారం శేషగిరి భవన్ అయన మాట్లాడుతూ శత వసంతోత్సవాల ప్రారంభిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన కూలి లైన్ సూర్యోదయ పాఠశాల నుంచి ప్రారంభమై ఎంజి రోడ్డు, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా పోస్టాఫీసు సెంటరు కు కొనసాగుతుందని, శత వసంతాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వంద మంది రెడ్ షర్ట్ వాలింటర్స్ పార్టీ జెండాలతో కవాతు నిర్వహిస్తారని తెలిపారు. పోస్టాఫీసు సెంటరులో జెండావిష్కరించిన అనంతరం సభ నిర్వహిస్తామని తెలిపారు. ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో నియోజకవర్గ స్థాయి శత వసంతోత్సవాల బహిరంగ సభలు నిర్వహించబోతున్నామని తెలిపారు. కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారని సాబీర్ తెలిపారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల

- క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి కృషి......
- క్రిస్మస్ పండగ సందర్భంగా ఖమ్మం సిఎస్ఐ చర్చీలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 25:**
క్రిస్టియన్ మైనార్టీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్, బిషప్ లు మంత్రికి ఆశీర్వచనాలను అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రేమ, కరుణ, సహనం, శాంతి, త్యాగం, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని లోక రక్షకుడు యేసు ప్రభువు అందించిన మహోన్నతమైన సందేశం అందరికీ ఆదర్శమని, ఆ ప్రభువు చల్లని చూపు ప్రజల మీద ఉండాలని, అందరూ బాగుండాలని, ప్రభువు ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవలు అందించేలా శక్తినివ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి క్రిస్టియన్ మైనారిటీ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, క్రిస్టియన్ మైనారిటీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో క్రీస్తు జయంతి మహోత్సవం






**సీకే న్యూస్ డిసెంబర్ 25 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ క్రైస్తవ రోమన్ క్యాథలిక్ చర్చి ఫాదర్ జోసెఫ్ ఆధ్వర్యంలో క్రీస్తు జయంతి మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారపల్లి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా వచ్చారు
మారేపల్లి ప్రవీణ్ కుమార్ క్రైస్తవ సంఘ కుటుంబముల ప్రజలతో మాట్లాడుతూ బాల యేసు జననం మానవాళికి శుభదినం ,ఆ బాల యేసు జన్మించి, మనలో ఉన్న చీకటిని పారద్రోలి వెలుతురు మనకు ప్రసాదించినటువంటి గొప్పది .మనము ఒకరినొకరం ప్రేమించుకుంటూ జీవించి ఉండాలి, ఒకరిపై ఒకరు కోప క్రోధ మదమత్సర్యంతో ఉండకూడదని, శాంతి సమాధానముతో జీవించి బ్రతకాలి, ఆ బాల యేసు కోరుకుంటూ ఉన్నాడని, ప్రతి కుటుంబంలో ఉన్నటువంటి సమస్యలను తొలగించి, ఆ చిన్నారి బాల యేసు ఆశీస్సులు మీ అందరి కుటుంబాలు మీద ఉంటాయని ఆ దేవాది దేవుడైన ,ఆ బాల యేసు జన్మ వృత్తాంతాన్ని మనం తెలుసుకోవడం ఎంతో అవసరం, నిన్ను నీవు ప్రేమించుకున్నట్లు, నీవు నీ పొరుగు వారిని ప్రేమించుకొనుము అనే ఆ భావనతో ప్రతి ఒక్కరు మనసు కలిగి ఉండాలి, క్రైస్తవ భక్తులు అందరూ మనం మన పనులు చేసుకుంటూ ఇతరులకు సహాయం చేయాలి, కష్టాల్లో, నష్టాల్లో ఉన్నటువంటి వారిని ఓదార్చి వారికి తగు సహాయాన్ని అందించి ఆ కుటుంబాల్లో ఉన్నటువంటి ఆ లోటుపాట్లను తీసివేసి మన మానవత్వాన్ని చాటుకోవాలని బాల యేసు కూడా అటువంటి తల్లిదండ్రులు పెంచిన పెంపకంలో పెరిగి మానవ మనుగడ కోసం తాను మనిషి రూపంగా అవతారమెత్తి బాల యేసుగా జన్మించి మన మధ్యలో ఉన్నాడు కాబట్టి ప్రతి ఒక్క కుటుంబంలో ఉన్నటువంటి పిల్లలందరూ తల్లిదండ్రులను గౌరవించి వారు చెప్పినటువంటి విలువైనటువంటి మాటలను విని గురువులు చెప్పిన మాటలు అర్థం చేసుకొని ఉన్నతమైనటువంటి శిఖరాలకు ఎదిగలని, ఆ దేవదేవుని ఆ బాల యేసు ఆశీర్వాదాలు మీ అందరి కుటుంబాల మీద ఉండాలని అన్నారు.

# బహుజనులు ఉచిత పథకాల మాయలో పడకుండా రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి.



- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివ కుమార్ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్......
- బహుజన సమాజ్ పార్టీ లో చేరిన కొండా కౌశిక్
- బహుజన ఉద్యమానికి మా వంతు కృషి చేస్తాం ..... కొండా కౌశిక్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో చర్ల మండలని కి చెందిన కొండ కౌశిక్ మరియు పలువురు పార్టీలో జాయిన్ అయారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఇన్చార్జి తదికల శివ కుమార్ మరియు జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున మాట్లాడుతూ ఉచిత పథకాలు అనేవి ఆధిపత్య కులాల పార్టీలు రాజ్యాధికారం కోసం బహుజనులకు వేసే ఎర లాంటివనీ బహుజనులు ఉచిత పథకాల మాయలో పడకుండా రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలను పిలుపునిచ్చారు విప్లవ పార్టీలో ముఖ్య బాధ్యతల్లో పనిచేసిన కొండా కౌశిక్ మరియు పున్నారావు కుమారి సుశీల నాగమణి ఈశ్వరి ధనలక్ష్మి సూరమ్మ రెడ్డి లక్ష్మి బహుజన సమాజ్ పార్టీలో చేరడం శుభపరిణామం అని వారికి పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు కొండా కౌశిక్ ని అతనితో పాటు మిగిలిన వారిని సాదరంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బహుజన ఉద్యమం లో భాగస్వామ్యం అవ్వడానికి నిర్ణయించు కొని పార్టీలో చేరడం అనేది వీరి గొప్ప చైతన్యానికి నిదర్శనం అని అన్నారు పార్టీ నిరంతరం వీరికి అండగా ఉంటుందని తెలిపారు బహుజన రాజ్యాధికారం కోసం వీరి కృషి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

**కొండా కౌశిక్ మాట్లాడుతూ**
బహుజన రాజ్యాధికార ద్వారానే సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగుతాయని అధికారంలో ఎవరు యంతో వారికి సమాన వాటా కోసం ఉద్యమిస్తున్న బహుజన సమాజ్ పార్టీ విధానం నచ్చి సమాజ్ పార్టీలో చేరడం జరిగిందని కొండా కౌశిక్ అన్నారు భవిష్యత్తులో బహుజన సమాజ్ పార్టీ ఆదేశాల మేరకు కార్యచరణ నిర్వ ఇస్తామని చెప్పారు ఇప్పటివరకు సహకరించినట్లుగానే అందరూ కూడా భోజనం ఉద్యమానికి నేను చేయబోయే కార్యక్రమం సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరన్ భద్రాచలం నియోజకవర్గం కోశాధికారి కొప్పుల నారాయణ భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# బేతేలు ప్రార్థన మందిరము చేర్చి లో క్రిస్మస్ వేడుకలు.

- పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సమితి సింగారం బేతే లు ప్రార్ధన మందిరము చర్చ్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం పాయం గారిని చర్చి కమిటీ సభ్యులు సన్మానించారు అనంతరం పాయం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు పాయం మాట్లాడుతూ బుధవారం క్రిస్మస్ పండుగను మీ అందరితో జరుపుకోవడం చాలా సంతోషకరమని
ఈ కార్యక్రమానికి హాజరుకావడం అదృష్టంగా భావిస్తున్నానని ఎంతో నిష్ట నియమాలతో ప్రార్థనలు చేసిన మీ అందరికీ ఆ ఏసు ప్రభు కృప కటాక్షాలు మీ అందరికీ చేకూరుతాయని అదేవిధంగా మీ అందరికీ నా తరపున పినపాక నియోజకవర్గ ప్రజల తరపున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.
ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మానవాళి శాంతి కోసం ఏసుప్రభు జన్మించినారు.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని.నర్సాయిగూడెం గ్రామంలో.
ఎస్టీ జాన్ చర్చి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించినారు. ఈ క్రిస్మస్ వేడుక లో గుడి పెద్దలు.కాట జోజప్ప. పసల చిన్నయ్య. కాట ఇన్సెంట్. గుడిగ సాలయ్య. మాదాసు ప్రసాద్.గ్రామ పెద్దలు పసల ఇన్నయ్య .మాదాసు బాలశౌరి.కాట బాలరాజు. మాజీ సర్పంచ్ దామోదర్ మాజీ ఎంపీటీసీ పసల జ్యోతి విజయనందు క్రైస్తవ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

# ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ మాత్రమే.





**సి కె న్యూస్ డిసెంబర్ 25 ముంబై జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
కరుణాపురం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.ధర్మసాగర్ మండలం, కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి , వారి సతీమణి వినయరాణి పాల్గొన్నారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని తెలిపారు. అందరినీ ప్రేమించాలి, శాంతిమార్గంలో నడవాలి, పేవాభావంతో మెలగాలి' అనే క్రీస్తు బోధనలు సర్వమానవాళికీ ఆచరణీయమని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా పేరుపొందిన కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరానికి ప్రపంచస్థాయి గుర్తింపు దక్కిందన్నారు. ఈ ప్రార్థన మందిరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ పాల్సన్ రాజ్, పాస్టర్లు, పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా నేత ఏపూరికి కన్నీటి వీడ్కోలు.

- ఘన నివాళులర్పించిన కూనంనేని.
- అంతిమయాత్రలో పాల్గొన్న జిల్లా, రాష్ట్ర నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**ఇల్లందు : సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సంఘం రాష్ట్ర నాయకులు ఏపూరి బ్రహ్మం (68) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ భుధవారం అయన స్వగృహం ఇల్లందులో మృతిచెందారు. మృతివార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏ ఐ టి యు సి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ తదితరులు ఇల్లందుకు చేరుకున్నారు. పార్టీ కార్యకర్తల సందర్శనార్థం నియోజకవర్గ కార్యాలయం 'విఠల్ రావు భవన్'లో ఉంచారు. మృతదేహంపై పార్టీ జెండాను, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో బలమైన నాయకున్ని కోల్పోయామని, అయన మృతి, ప్రజా, రైతు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. బ్రహ్మం ఆశయాల సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపర్చారు అంతమ యాత్రలో పాల్గొన్న వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, బ్రాంచ్ సెక్రెటరీ నజీర్ అహ్మద్,పట్టణ మండల కార్యదర్శిలు బంధం నాగయ్య ఉడత ఐలయ్య, కౌన్సిలర్ రవీందర్,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ధమ్మల పాటి వెంకటేశ్వర్లు. వివిధ రాజకీయ పార్టీల నేతలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు పలువురు సంఘీభావంగా పాల్గొన్నారు

# ముక్కోటి అధ్యయనోత్సవాలకి సర్వం సిద్ధం.....!

- 20 రోజులపాటు జరగనున్న ముక్కోటి ఉత్సవాలు
- పాత్రికేయుల సమావేశంలో ఆలయ ఈవో ఎల్ రమాదేవి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 25,** ఈనెల 31 నుండి జనవరి 20 తారీకు వరకు 20 రోజులపాటు ముక్కోటి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా ఆధ్యాత్మికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో రమాదేవి పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ముక్కోటి ఉత్సవాల సందర్భంగా బుధవారం ఆలయ ఆవరణలోని చిత్రకోట మండపంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈవో రమాదేవి మాట్లాడుతూ దక్ష అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన చరిత్రలోనే శ్రీరామనవమి తర్వాత అత్యంత ప్రాధాన్యత గల ముక్కోటి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని ఆమె తెలిపారు. ఈనెల 31 నుండి స్వామివారి దశావతారాలు ప్రారంభం అవుతున్నాయని రోజాక్క అవతారంలో భక్తులకు సీతారామచంద్ర స్వామి వారు దర్శనం ఇయ్యనున్నారని స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. జనవరి 9వ తారీకు సాయంత్రం నాలుగు గంటల నుండి గోదారి నది తీరాన సీతారాముల హంస తెప్పోత్సవ విహారయాత్ర ను నిర్వహిస్తున్నామని ఈ తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా రెవిన్యూ పంచాయతీ అధికారులు సంయుక్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెప్పోత్సవంలో ప్రత్యేకంగా నిలిచే బాణసంచా కార్యక్రమాన్ని భక్తులందరూ తిలకించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జనవరి 10వ తారీఖున నిర్వహించే వైకుంఠ ఉత్తర ద్వార దర్శనానికి టిక్కెట్లను ఇప్పటికే ఆన్లైన్లో అందుబాటులోకి తెచ్చామని ఉత్తర ద్వాదశ నాకు వచ్చే భక్తులు తెల్లవారుజాము మూడు గంటలకే కేటాయించిన సెక్టరులకు వచ్చే అవకాశాన్ని కల్పిస్తున్నామని ఐదు గంటలు ఉండి ఆరు గంటల వరకు ఉత్తర ద్వారం గుండా స్వామి వారి దక్షిణ అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్నం ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు సాయంత్రం మిథున స్టేడియం వద్ద సాంస్కృతిక నృత్య కళా ప్రదర్శన నిర్వహిస్తున్నామని అంతేకాకుండా ఈ సంవత్సరం ప్రత్యేకంగా గోదావరి నది తీరాన గిరిజన ఉత్సవాలను కూడా నిర్వహిస్తూ ఈ ప్రాంత సంస్కృతి సంప్రదాయాలను రాష్ట్ర వ్యాప్తంగా తెలియజేసే ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నామని ఆమె పాత్రికేయులతో తెలిపారు

# జానంపేట గ్రామంలో సిపిఐ పార్టీ శతాజయంతి ఉత్సవాలు




**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 25,**
పినపాక మండలం జానంపేట గ్రామంలో సిపిఐ శతాజియంతి ఉత్సవాల్లో పాల్గొని జెండా ఎగరవేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ అయోధ్య. పినపాక నియోజకవర్గ కార్యదర్శి స రెడ్డి పుల్లారెడ్డి సీనియర్ నాయకులు పాకాల పాటిచందు, జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు ,సీనియర్ నాయకులు తోగటి వీరభద్రాచారి, తోగటి కుమార్, మండల కార్యదర్శి పద్మనాభ రాజు, గడ్డం మనోహర చారి, కార్యకర్తలుగా పాల్గొన్నారు

# క్రిస్మస్ పర్వదినం 50 మందికి నూతన వస్త్రాలు

- బీదలను కనికరించడమే నిజమైన క్రిస్మస్.
- రత్న కుమార్ ను అభినందించిన సిఐ రమేష్ కుమార్, కె పి సి పి డి నరసింహారావు
- ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలి. కాపు సీతాలక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ కాలనీలో వార్త తరంగాలు దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ వారి నివాసంలో శానిటేషన్ సిబ్బందితో కలిసి ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి టూ టౌన్ సిఐ రమేష్ కుమార్ కెపిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బీదలను కనికరించువాడు ధన్యుడు అని బైబిలు సెలవిస్తున్నది దానినే అనుసరిస్తూ రత్నకుమార్ వారి సొంత ఖర్చులతో దాదాపు 50 మందికి నూతన వస్త్రాలు అందజేసి వారికి భోజనం పెట్టి క్రిస్మస్ సంబరాలు వారితో కలిసి నిర్వహించారు. గౌతమ్ పూర్ పంచాయతీలో శానిటేషన్ సిబ్బంది సింగరేణి కాంటాక్ట్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఇటువంటి వేడుకలు ఇటువంటి సేవా కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రత్నకుమార్ వార్త తరంగాలు మాట్లాడుతూ బీదలను కనికరించువాడు ధన్యుడు అని బైబిలు సెలవిస్తున్నది నిజమైన క్రిస్మస్ అంటే బీదలను ప్రేమించి వారికి నూతన వస్త్రాలు అందజేసి వారిలో ఆనందాన్ని చూడడమే నిజమైన క్రిస్మస్ అని ఇటువంటి కార్యక్రమాలు చేయడం చాలా



సంతోషంగా ఉందని వారి ముఖంలోని ఆనందం చూసిన వెంటనే నిజమైన క్రిస్మస్ జరుపుకున్నంత సంతోషంగా నాకున్నదని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ బీదవారిని కనికరించాలని ప్రేమించాలని ఎవరికీ తోచిన సహాయాలు వారికి అందజేయాలని మీకు ఉన్నదాంట్లోనే వారికి కూడా తోచిన సహాయాన్ని అందిస్తే వారి సంతోషంగా ఉంటారని వారి సంతోషంగా ఉంటే మనకు ఎంతో ఆనందంగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి టూ టౌన్ సిఐ రమేష్ కుమార్ కే పి సి కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహారావు దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ వార్తా తరంగాలు జాతీయ దినపత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ వివోఏ పద్మ కిరణ్ ఈవెంట్స్ ఆర్గనైజర్ జీ టీవీ చైర్మన్ గండికోట కిరణ్ కుమార్ కుంచా అజయ్ కుమార్ కాపు ఈశ్వరి సుమ శానిటేషన్ సూపర్వైజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర ఆత్మ చర్చిలో ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల పవిత్రాత్మ చర్చిలో పాస్టర్ జాన్ పహుల్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా క్రైస్తవల కుటుంబ సభ్యులతో పిల్లలు పెద్దలు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పసల శౌరి. దోమ్నిక్ సుష్మ. శ్రీవమ్మ. సుధీర్. మాదాస్ అంతయ్య. పెద్దకోట్ల శివమ్మ. మాదాస్ చిన్నమ్మ. ఆరోగ్యమ్మ. తదితరులు పాల్గొన్నారు. చర్చి ఫాదర్ మాట్లాడుతూ. ప్రపంచ శాంతి కోసం ఏసుప్రభు. జన్మించినాడని. శాంతియుతంగా ధర్మము వైపు మానవజాతి నడవాలని మాట్లాడినారు.



# పెద్దమ్మగుడి లో వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు మార్గశిర బహుళ దశమి నుండి ద్వాదశి వరకు 3రోజులు దేవాలయ పవిత్రత మరియు భక్తుల సర్వశ్రేయస్సు కొరకు జరుపబడు "పవిత్రోత్సవములు" బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభించబ డినవి. ఈ ఉత్సవములు వేదస్వస్తితో ప్రారంభించ బడి గణపతి పూజ, స్వస్తిపుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన, దీక్షాకంకణధారణ తదితర పూజలు జరిపిన పిదప, యాగశాల నందు శోడషస్థంభ పూజ, అఖండ దీపారాధన, సప్తశోదషమాతృక పూజ, సర్వతోభద్రమండపా రాధన పూజలు నిర్వహించ బడినవి. తదుపరి హారతి, తీర్థప్రసాద వితరణ గావించబడినది. మంగళవాయిద్యములచే అర్చకులు, భక్తులు దేవస్థానం చేరువలో ఉన్న పుట్టవద్దకు వెళ్లి అచ్చట పూజలు నిర్వహించి, మృత్తికా సంగ్రహణం (పుట్ట బంగారం) తీసుకొని యాగశాల కు తీసుకురావడం జరుగును. అనంతరం మంగళవాయిద్యముల చే దేవాలయం నుండి పవిత్రాలు యాగశాలలోని మండపానికి తీసుకొచ్చి ప్రత్యేకపూజలు నిర్వహింబడును. ఇట్టి పూజలు దేవస్థాన అర్చకుల ఆధ్వర్యంలో ఎ.ఎస్.కె.సంతోష్తో పాటు ఋత్వికులు, ఖమ్మం వారిచే జరుప బడుచున్నవి. ఇట్టి కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములను స్వీకరించినారు. అదేవిధంగా పవిత్రోత్సముల లో భాగంగా తేది: 26.12.2024, గురువారం 2వ రోజున మధ్యాహ్నం చండీహెూమం నిర్వహించబడును కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని మనవి. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి, భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాల సీ ఆర్ టి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.

- ఎస్ ఎఫ్ ఐ.
- ఆరు నెలల పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలి.
- ఆశ్రమ పాఠశాల సీ ఆర్ టి ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు..ఎస్ ఎఫ్ ఐ.
- యస్. భూపేందర్ జిల్లా ఉపాధ్యక్షులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**భద్రాచలం పట్టణంలో ఐటిడిఏ ఆఫీస్ ముందు ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్లు(సీ ఆర్ టి) చేస్తున్న నిరవధిక సమ్మెకు ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, ఈ నిరవధిక సమ్మెకు మద్దతు తెలియజేస్తూ జిల్లా ఉపాధ్యక్షులు యస్. భూపేందర్ మాట్లాడుతూ...
గత ఆరు రోజులుగా ఆశ్రమ పాఠశాలల సీ ఆర్ టి ఉద్యోగులు నిర్వర్తిక సమ్మె ఎస్ ఎఫ్ ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించ లేదని తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పేద, విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించడంలో ముందుండే కాంట్రాక్ట్ టీచర్లకు గత ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో రాకముందు హామీలు ఇచ్చి అధికారం వచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను నెరవేర్చే దాంట్లో ముందు ఉండకుండా టీచర్లను ఇబ్బందులు పెడుతున్నారని, ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం చెబుతున్న చట్టాన్ని కూడా తుంగలో తొక్కుతూ,రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయకుండా ఉద్యోగులను అనేక ఇబ్బందుల కు గురి చేస్తున్నారని ఆయన అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా 2,100 మంది కాంట్రాక్ట్ టీచర్స్ పనిచేస్తున్న వారి ఉద్యోగ భద్రత లేదని, జీతభత్యాలు ఏమాత్రం పట్టించుకోకుండా అరకురా జీతాలను కూడా నెలనెలా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాల సీ ఆర్ టీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని, పాఠశాలలో చదువులు లేక ఉపాధ్యాయులు బోధన సిబ్బంది సమ్మెలో ఉంటే ఎలా చదువుకుంటారని విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని కొంతమంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేసిన ఆశించిన మేరకు సిలబస్ పూర్తికావడం లేదని పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో పరీక్షలు ఎలా రాయాలని ఆందోళన లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉద్యోగుల తో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయకపోతే ఎస్ ఎఫ్ టి ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలో ని విద్యార్థులందరి నీ సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఈనెల 28 న హైదరాబాద్ లో జరిగే న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయండి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను ఈనెల 28 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నారు దీనికి ప్రజలు ప్రజా స్వామ్యవాదులు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని చర్ల మండలం కేంద్రంలో ఉన్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. ప్రపంచంలో ప్రజలంతా ఎర్ర జెండా వైపే చూస్తున్నారని అందులో భాగంగానే ఎర్ర జెండాలన్నీ ఐక్యం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆ క్రమంలోనే భారత దేశంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అనేక విప్లవ పార్టీలతో చర్చలు జరిపి ఈ నెల 28న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం కాబోతున్నాయని ఆయన అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఎంతోమంది పేద ప్రజలకు ఆదివాసి గిరిజనులకు భూమిలేని పేదలకు పోడు భూమి కొట్టించిందని వేలాదిమంది తమ అమూల్యమైన ప్రాణాలను ప్రజల కోసం రక్త తరఫున చేశారని ఆయన అన్నారు. పేద ప్రజలకు అండైన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ వైపు అందరూ ఆకర్షితులవుతున్నారని ఆ పార్టీతోటే నూతన ప్రజాసామిక విప్లవం సాధ్యమని భావిస్తున్నాం కావున ఈ సదస్సుకు మేధావులు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరుతున్న ఈ కార్యక్రమంలో స్వరూప్ లావణ్య లక్ష్మి సరిత స్వప్న హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఓలా స్కూటర్ షో రూమ్ ను ప్రారంభించిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,** పాల్వంచలో ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ ను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. బుధవారం పాత పాల్వంచలో నూతనంగా ఏర్పాటు చేసిన షో రూమ్ ను ప్రారంభించిన అనంతరం కొత్వాల మాట్లాడుతూ కస్టమర్లకు సరసమైన ధరలకు, నాణ్యమైన సేవలతో స్కూటర్లు అందించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, షాప్ నిర్వాహకులు మర్రి షణ్ముఖ సాయి, మర్రి సాయి శివ, వెలదాండి శ్రీకాంత్, చింటు, నవీన్, సతీష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, మహ్మద్ అబ్దుల్, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా సీయోను ప్రార్థన మందిరంలో



**డిసెంబర్ 25 (సి కె న్యూస్)**చేగుంట చేగుంట మండల పట్టణకేంద్రంలోని గల పొల్లంపల్లి గ్రామంలో 25, 12,2024 బుధవారం నాడు ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుక సీయోను ప్రార్థన మందిరం, పోలంపల్లిలో, నిర్వహించారు, పొలంపల్లి సీయోను సంఘ కాపరి, పాస్టర్ జాన్ పాల్, క్రీస్తు జననం గురించి మాట్లాడారు, ఏసుక్రీస్తు, పుట్టినరోజు, ప్రపంచవ్యాప్తంగా ఈ డిసెంబర్ 25న జరుపుకుంటారు ఏసుక్రీస్తు నమ్ముకుంటే, కొందరు ఇంగ్లీష్ దేవుడని అంటుంటారు ఏసుక్రీస్తు ఇంగ్లీష్ దేవుడు కాదు, ఆయన బెత్లహేములో జన్మించాడు ఏసుక్రీస్తు దేవుని వద్దకు వెళ్తే మతం మార్చుకున్నారు, అంటారు నిజానికి ఏసుక్రీస్తు మతం మార్చుకో అనే దేవుడు కాదు మనస్సును మార్చుకోమని చెప్పిన దేవుడు, నిజానికి ఏ కుల వృత్తి వారైనా, వారి కుల వృత్తి ని వదులుకో మనలేదు నీ శరీరానికి,చెడును, మార్చుకొని మంచి మార్గంలో, నడవమన్న దేవుడు క్రీస్తు నిజానికి భూమిని ఆకాశాన్ని సృష్టించిన దేవుడు ఏసుక్రీస్తు ఆయన ఈ పరలోక రాజ్యంలో స్థిరమైన పునాది, ఈయనే మన దేవుడు ఏసుక్రీస్తు అని, అన్నారు, మనసుంటే మార్గం ఆ మార్గమే ఏసుక్రీస్తు నేనే జీవమును నేనే సత్యమును నేనే మార్గమును అన్న దేవుడు క్రీస్తునీ నమ్ముకో పరలోకాన్ని చెరుకో, నిజంగా క్రీస్తు పశువుల పాక దగ్గర జన్మించిన మన దేవుడు క్రీస్తు, ఏసుక్రీస్తు జననం అనేది ఈ డిసెంబర్ 1వ తారీఖు నుంచి డిసెంబర్ 31 వరకు, నిర్వహిస్తారు, హల్లెలూయ, ఆమెన్, ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్థనమందిర, సంఘ కాపరి, సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ధర్మోజి గూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) డిసెంబర్ 25:**చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి దాసరి రామచంద్రం, లింగాల వరదరాజు బుధవారం టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల సింహాద్రి,యూత్ కమిటీ అధ్యక్షుడు యముడాల సాయికృష్ణ,మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు,కార్మిక శాఖ మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి శ్రీనివాస్ చారి,మాజీ అధ్యక్షుడు ముప్పిడి నరేందర్ గౌడ్,మాజీ వార్డ్ మెంబర్లు జంగం నవీన్, పిసాటి బాలమణి రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి సామిడి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్, కోశాధికారి రాఘవేంద్ర చారి, యూత్ మాజీ అధ్యక్షులు గుడ్డేటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు యమడాల మల్లేశం ,శంకర్ , ఎంగాలి రవీందర్ రెడ్డి,చిన్నం శ్రవణ్,బొనకుర్తి శ్రీనివాస్, పిశాటి మనోహర్,సామిడి బాల్ రెడ్డి,గుర్రం నరసింహ, దాసరి లింగయ్య,యూత్ కార్యదర్శులు సామిడి నరేందర్ రెడ్డి , చెరుకు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ చింతా సమ్మయ్య గారి భౌతిక గాయానికి నివాళ్లు అర్పిస్తున్న శ్రీ పొదేం వీరయ్య గారు



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**ములుగు జిల్లా వాజేడు మండలం ఆర్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతా సమ్మయ్య మంగళవారం రాత్రి అనారోగ్యం తో మరణించడం జరిగింది.వారి భౌతికకాయాన్ని దర్శించిన పొదం వీరయ్య వారి గురించి మాట్లాడుతూ రాజకీయం లో అంతులేని అనుభవం కలిగిన చింత సమ్మయ్య అయిదు సార్లు సర్పంచ్ గా ఎన్నిక అయ్యి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా ఏక చత్రాధిపత్యం గా చింతూరు పంచాయతీ సర్పంచ్ గా ఎనలేని సేవలు అందించారు. మంచికి మారుపేరు ఆయన, సమ్మయ్య ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రతిఒక్కరికీ అండగా నిలపడిన ని నికార్సైన మనిషి,ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి తనదైన ముద్ర వేసుకున్నటివారు మనిషి చింత సమ్మయ్య. ఆయన మరణం వాజేడు మండల కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తల కు తీరని లోటు అని వారి భౌతిక కాయానికి
భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర పారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోడెం వీరయ్య హాజరై పార్టీ జెండా కప్పి నివాళ్ళు అర్పించారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య.



**సీకే న్యూస్ యాదగిరిగుట్ట డిసెంబర్ 25..**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో క్రిస్మస్ పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య. పాల్గొన్నారు.
ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి గెత్సే ప్రార్థన మందిరం లో,ఆలేరు పట్టణంలోని పలు చర్చిలు, గుండ్ల గూడెం గ్రామంలో రెండు చర్చిల్లో ఆత్మకూరు మండలం కేంద్రంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.ఈ సందర్భంగా కేక కట్ చేసి క్రిస్టియన్ సోదరి సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మాట్లాడుతూ సాటి మనిషి పట్ల ప్రేమను, దయను కలిగి ఉండి నిస్వార్థంగా సేవ చేయడం,ఆ ఏసుక్రీస్తు నుండి మనం నేర్చుకోవాల్సిన సుగుణాలు,మనకు కీడు తలపెట్టిన వారినైన సరే క్షమించగల గొప్పగుణం ఏసు నుండి నేర్చుకోవాలి,కరుణామయుడైన యేసు దీవెనలు మీ ఇంటిల్లపాదకి లభించారని కోరుకుంటు క్రైస్తవ సోదర, సోదరిమాణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు.ప్రేమ, శాంతి ద్వార ఎద్దైన సాధించవచ్చని యేసు ప్రజు నిరూపించాడు.యేసుక్రీసు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## కమ్మ గూడెంలో లూర్దు మాతచర్చిలో ఘనంగా.క్రిస్మస్ వేడుకలు.

ఏసు అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి..
ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25 :** భువనగిరి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం మండల పరిధిలోని కమ్మగూడెం లూర్దమాత చర్చిలో ఫాదర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మానవవాళికి ప్రేమ,శాంతిమార్గం చూపిన మహనీయుడు ఏసుక్రీస్తుని,అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని ప్రార్థించారు.క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు చెరుకు శివయ్య గౌడ్ నాగారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెలిదే నాగేశ్వర్ కొండూరు సాయి బత్తిని సహదేవ్ కొండూరుభాస్కర్ ఐటిపాముల రవీందర్ కొంపెల్లి సత్యనారాయణ చలకుర్తి బ్రహ్మాచారి ఏం శౌరి ఏం సాగర్ పి అలెగ్జాండర్ పి కార్తిక్ . మాదాసు ఆందోని.స్వరూపరాణి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రదీప్,క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి పాలేరు:**పాలేరు నియోజకవర్గంలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, ఎదులాపురం, గుదిమళ్ళ, కొండాపురం గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో, తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాస్టర్ లు దయాకర్ రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో వావ్ ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో రామసహాయం అరవింద్ రెడ్డి తల్లి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ ఉచిత విద్య కోసం దరఖాస్తులకు ఆహ్వానం




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం డిసెంబర్ 25 :**
వికారాబాద్ కేంద్రంగా నడుస్తున్న గయాసుద్దీన్ బాబు ఖాన్ చారిటబుల్ ట్రస్ట్(జీబీకే) ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ (హెచ్ ఐ ఇ) జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఉచిత సీటు కోసం పదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హెచ్ఐఈ డైరెక్టర్ జావేద్ హుద్ తెలిపారు. బుధవారం ఖమ్మం నగరంలోని సితార హొటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులుకు (బాలురు) డిసెంబర్ 15 నుండి జనవరి 15 వరకు ఆన్లైన్లో హైసెట్-25 పరీక్ష నిర్వహిస్తున్నట్లు హెచ్ఐఈ డైరెక్టర్ జావేద్ హుద్ అన్నారు.విద్యావంతులు, మేధావుల, విద్యార్థులు , తల్లిదండ్రుల తో జరిగిన హైసెట్-25 దరఖాస్తు చేసుకునే ప్రక్రియపై అవగాహన సదస్సు లో ట్రస్టీ జావేద్ హుద్ మాట్లాడుతూ హెచ్ఐఈ కళాశాల 13 సంవత్సరాల నుంచి నాణ్యత ప్రమాణాలతో నడుపుతు న్నామని పేర్కొన్నారు. ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కుల మతాలకు అతీతంగా విద్యార్థులు 125 సీట్లకు ఈ పరీక్షలు రాసి, ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఇంటర్మీడియెట్ ఎంపీసీ, బైపిసి, ఎంఇసి కోర్సుల్లో తమ కళాశాలలో ఉచితం గా విద్యనందిస్తామని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ (ఐఐటీ, ఎన్ఐటీ, ఎంబీబీఎస్ కోసం), ఎంఈసీ కోసం ఇంటిగ్రేటెడ్ కోచింగ్ తో పూర్తి రెసిడెన్షియల్ ప్రోగ్రామ్ అందిస్తున్నామన్నారు. సమగ్ర సమాచారం కోసం సెల్ నంబరు 9866556876 సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు హెచ్ టీటీపీ://హెచ్ఐఈఎస్ఈటీ డాటిన్ వెబ్సైట్లో సంప్రదించవచ్చని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మోహమ్మద్ మొయిన్ , ట్రస్ట్ ఇన్స్ట్రక్టర్ అబ్దుల్ మలీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫ్యాక్టరీ హొటల్ ప్రారంభోత్సవములో పాల్గొన్న టీ జె యు అధ్యక్షులు షానూర్ బాబా



**యాదగిరిగుట్ట సీకే న్యూస్...డిసెంబర్ 25..** బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో నూతనంగా చెఫ్ ఫుడ్ ఫ్యాక్టరీ హొటల్ ప్రారంభోత్సవంలో పాల్గొని హొటల్ యాజమాని నవీన్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్. షానూర్ బాబా
వారితోపాటు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా ఫసిద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణలో పాల్గొననున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**యాదగిరిగుట్ట డిసెంబర్ 25 సి కె న్యూస్ :** తేదీ : 26 - 12 -2024 - గురువారం రోజు ఉదయం 5:45 నిమిషాలకు తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహ స్వామి స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరిగుట్ట ప్రదక్షిణ లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొననున్నారు. కావున ఈ గిరిప్రదక్షిణలో పెద్ద ఎత్తున్న పాల్గొని స్వామి వారికి కృపాకు పాత్రులు కావాల్సిందిగా కోరుతున్నాము.

## ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా మైసోల్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్.



**సికే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25.**
ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా వలిగొండ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్, యూత్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ ఉదయ్, మండల యూత్ ఉపాధ్యక్షులు మనోజ్, ఎండీ సయ్యద్, గోదా రంజిత్,బత్తిని అరుణ్,ఎమ్మె నవీన్,ఎండీ సజీత్,పబ్బు శివ, బత్తిని కృష్ణ, పిట్టల ప్రవీణ్, తోట చింటూ, బాలు, మధు,వినయ్, విన్ను,రవి, ప్రవీణ్, విక్కీ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# “దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు.” (లూకా 2:11)






## “బోథ్ హార్వెస్ట్ చర్చి లో ఘనంగా క్రిస్టమస్ సెలబ్రేషన్”

సి కె న్యూస్ ప్రతినిధి

అదిలాబాద్ జిల్లా బోత్ మండల కేంద్రంలోని హార్వెస్ట్ చర్చిలో స్థానిక క్రైస్తవ సహోదరీ సహోదరులు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.
నేపథ్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిషప్. డాక్టర్. పీటర్ నాయక్ మాట్లాడుతూ క్రిస్టమస్ సందేశం అందించారు.
ఈ క్రమములో వారు మాట్లాడుతూ ప్రపంచంలో యావత్ మానవాళిని ప్రేమించి తాను తగ్గించుకున్న విధానం గురించి వివరించారు.
అహంకారపూరిత జీవితం ఎప్పటికి ఇతరులను ప్రేమించలేదని పేర్కొన్నారు.

అలాగే క్రీస్తు గురించి పౌలు చెప్పిన మాటల్ని గుర్తు చేశారు.

క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించు కొనెను. అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను. అని బిషప్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ పేర్కొన్నారు.
అనంతరం స్థానికి పాస్టర్ సునిల్ మాట్లాడుతూ, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొచ్చేరా సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.





# న్యూరో (బ్రెయిన్) సమస్యతో బాధపడుతున్న లకావత్ తార్య ని పరామర్శించిన భద్రాద్రి బంజారా నాయకులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు వారి తండ్రి బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలో న్యూరో (బ్రెయిన్) సమస్యతో గత కొన్ని రోజుల నుండి బాధపడుతూ బెడ్ సిక్ లో ఉన్న లకావత్ తార్య ని బుధవారం భద్రాద్రి బంజారా సేవా సంఘం నాయకులు పరామర్శించి నారు ఈ సందర్భంగా వారి కుటుంబాని కి మనోధైర్యాన్ని కలిపించి ఈ కుటుంబానికి అండగా నిలబడతామని భరోసా కల్పించినారు ఈ పరామర్శించిన వారిలో బాదావత్ గోవిందు టీ ఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భనోత్ కృష్ణ గురుకులం సెల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదావత్ బన్సీలాల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య తారా చంద్ ఎన్ సి సి ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు



# అభిమాని కోరిక తీర్చిన మంత్రి పొంగులేటి



- రెండు గంటలు ముందుగానే హైదరబాద్ లో షెడ్యూల్ ముగించుకుని ఖమ్మం రాక
- వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని అభిమానికి ఆశీర్వాదం

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే కాదు... అభిమానుల కోరికలనూ తీర్చడంలో పొంగులేటికి సాటి ఎవరూ లేరని మరోమారు నిరూపించుకున్నారు. ఖమ్మం నగరంలోని శ్రీరామ్ నగర్ కు చెందిన ఉల్లి సాయి భార్గవ్ అనే యువకుడు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరాభిమాని. ఈ నెల 22న మధిర లో జరిగిన తన వివాహానికి, 25న ఖమ్మంలోని కందగట్ల ఫంక్షన్ హాల్లో జరిగే వివాహ రిసెప్షన్ వేడుకకు మంత్రికి ఆహ్వానం అందించాడు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో జరిగే ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి వేంసూర్ కు రాత్రి 11.30గంటలకు రావాల్సి ఉండగా.... క్యాంప్ కార్యాలయ సిబ్బంది ద్వారా సాయి భార్గవ్ కోరికను తెలుసుకున్న మంత్రి పొంగులేటి వివాహ వేడుకకు హాజరయ్యేందుకు హైదరాబాద్ లో తన షెడ్యూల్ ని రెండు గంటల ముందుగానే ముగించుకుని ఖమ్మంలో జరిగిన సాయి భార్గవ్ రిసెప్షన్ లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. మంత్రి పొంగులేటి తన వివాహానికి హాజరు కావడం పట్ల సాయి తో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దేవాంగసంక్షేమసంఘం ఆధ్వర్యంలో కాల పట్టిక ఆవిష్కరణ

సత్యవేడు, డిసెంబర్ 25 సికె న్యూస్ ప్రతినిధి,తిరుపతి జిల్లా సత్యవేడులో దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలపట్టికలను ఆవిష్కరించారు. బుధవారం దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు జక్కుల పాండురంగయ్య ఆధ్వర్యంలో సంఘం సభ్యులు పలువురు కాల పట్టికలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పాండురంగయ్య మాట్లాడుతూ దేవాంగ సంక్షేమ సంఘం కేవలం సేవా కార్యక్రమాలు కాకుండా కాల పట్టికలను ముద్రించి పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రధానంగా ఏ శుభకార్యం నిర్వహించాలన్న ప్రతి ఒక్కరికి కాల పట్టిక అవసరమన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్నామన్నారు
ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి యారాశి.మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు మన్నె. గణపతి,కోశాధికారి పోజాల.రవిబాబు,సంయుక్త కార్యదర్శి మాచర్ల.చెంచులయ్య,కార్యవర్గ సభ్యులు మన్నే.అయ్యప్ప,సల్ల.సునీల్ తదితరులు పాల్గొన్నారు

## నలుగురు అంగన్వాడి టీచర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి డిసెంబర్ 25 సీకే న్యూస్ :భువనగిరి అంగన్వాడీ టీచర్ లను సస్పెండ్ చేస్తూ బాలామృతాన్ని పక్కదారి పట్టించారని విచారణలో వాస్తవం తేలడంతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అంగన్వాడీ టీచర్లను సస్పెండ్ చేయడం జరిగింది . భువనగిరిలో పశువుల పాకలో బాలామృతం లభించడం జరిగినందున, అధికారులు విచారణ జరిపి కలెక్ట ర్ కి నివేదిక అందజేయడం జరిగింది.. తదుపరి యాదగిరిగుట్ట 3వ సెంటర్ , మంతపురి, పుట్టగూడెం, మోత్కుర్ 7 .పైన తెలిపిన అంగన్వాడి సెంటర్లలో లలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లను సస్పెండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను ప్రారంభించిన తుంబురు దయాకర్ రెడ్డి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:నూతన వావ్ ఎకో మోటార్స్ వారి ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి.
పాలేరు నియోజకవర్గం,ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్ నందు ఈ రోజు వార్త ఆఫీస్ ఎదురుగా వావ్ ఎకో మోటార్స్ వారి ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తుంబురు దయాకర్ రెడ్డి.నూతన హంగులతో చాలా అధునాతన సాంకేతిక సదుపాయాలతో కూడిన బైక్లు మార్కెట్ లోకి రావడం,కాలుష్య నివారణ కు దోహద పడుతుందని, చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.రాబోవు రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా కాలుష్య నివారణ జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా బైక్ నడిపి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా.శివ రామకృష్ణ,భూక్యా సురేష్ నాయక్,షోరూం నిర్వాహకుడు అజ్మీరా.రాజేష్, ఖమ్మం రూరల్ మండల నాయకులు కళ్లెం శేష్ రెడ్డి, కొక్కు.రాజు, భరత్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 25, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని పినపాక పట్టి నగర్, మొరంపల్లి బంజర గ్రామ శివారులో గల మామిడి తోటలో కోడి పందాలు నడుస్తుండగా అట్టి స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు. ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులు, ఆరు ద్విచక్ర వాహనాలు, నాలుగు కోడి పుంజులు సుమారు పదివేల మూడు వందలు నగదు దొరికినట్టు సమాచారం. ఈ దాడుల్లో జిల్లా టాక్స్ ఫోర్స్ ఎస్ ఐ ప్రవీణ్, ఎస్ ఐ రామారావు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర ఎగ్జిట్ నెంబర్ గా ఎన్నిక అరవింద్ గౌడ్

యాదగిరిగుట్ట డిసెంబర్ 25 సీకే న్యూస్ : యాదాద్రి మాసాయిపేట గ్రామ వాసి బండ కింది అరవింద్ గౌడ్ సిద్దిపేట జిల్లాలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు మూడు రోజులు జరిగినాయి దానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్టు దేవ్ హాజరైనారు ఏవివిపి రాష్ట్ర మహాసభల్లో చివరి రోజు 25వ తేదీన రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర కమిటీలు ఏబీవీపీ ఎగ్జిట్ మెంబర్గా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన బండ కింది అరవింద్ గౌడ్ ఎన్నికైనందుకు గ్రామ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు ఏబీవీపీ సేవలు అభినందనీయం.



# నంబయ్యగుట్ట శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- రంగ రంగ వైభవంగా వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం
- సామూహిక వ్రతాలు నిర్వహించడం జరిగింది





**సి కె న్యూస్ షాద్ నగర్ : డిసెంబర్ 25**
షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం వేముల నర్వ గ్రామ పంచాయతీ పరిధిలోని గల నంబయ్య గుట్ట శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజు శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం రంగ రంగా వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామి వారి సన్నిధిలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవడం జరిగింది.

# ఘనంగా అయ్యప్ప స్వామి పూజ

ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



**సి కె న్యూస్ షాద్ నగర్: డిసెంబర్ 25 :**
మున్సిపాలిటీలోని ఆనంద్ కాలనీలో నమస్తే తెలంగాణ రూరల్ విలేకరి లక్కాకుల కిరణ్ స్వామి నివాసంలో అయ్యప్పస్వామి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజ్, కౌన్సిలర్ నందీశ్వర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్, సీనియర్ నాయకులు కడంపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను సన్మానించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు కిషన్ ముదిరాజ్.

- కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ జాతరను విజయవంతం చేయండి.
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు అందే బాబయ్య



**సి కె న్యూస్ షాద్ నగర్: డిసెంబర్ 25 :**డిసెంబర్ 26న మెదక్ జిల్లా చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో నిర్వహించనున్న ముదిరాజ్ మహా జాతర సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు అందే బాబయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణ కేంద్రంలో ముదిరాజ్ జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ జీవితంలో చేసిన సేవలను గుర్తుచేశారు. ఆయన ముదిరాజ్ సమాజ అభ్యున్నతికి పాటుపడి, సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాల్లో అనేక మార్పులను తీసుకువచ్చారు. ప్రత్యేకంగా పేదవర్గాల అభివృద్ధికి, యువత శిక్షణకు, ఉచిత విద్యా కార్యక్రమాల నిర్వహణకు కృషి చేశారని, వారి జీవితం సామాజిక సేవకు అంకితమైందని అన్నారు.సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించారు.వారసత్వాన్ని గుర్తించి, జాతరల ద్వారా భవిష్యత్తు తరాలకు ముదిరాజ్ సంస్కృతిని పరిచయం చేశారు. అనేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టి పేద వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ముదిరాజ్ జాతరలను నిర్వహించి, వారి సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రసారమయ్యేలా చేశారు.ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా నూతన కార్యక్రమాలకు శ్రీకరం చుట్టారని గుర్తు చేశారు.ఈ మహాసభకు పెద్ద సంఖ్యలో హాజరై కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ సేవలకు గౌరవం తెలియజేయాలని, ఆయన అందించిన ప్రేరణను పునరుద్ధరించాలని బాబయ్య కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ , ముదిరాజ్ మహాసభ సభ్యులు అంచా రాములు, కుడుముల బాలరాజ్, ఏవీఎం శ్రీధర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.


# ఫాతిమాపూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే

- ప్రేమతత్వం పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- హాజరైన మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,హరినాథ్ రెడ్డి



**సి కె న్యూస్ షాద్ నగర్ : డిసెంబర్ 25:**విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో ప్రజల జీవితాలలో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ లోని ఫాతిమాపూర్ చర్చిలో ఫాదర్ సైమాన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రేమ, దయ,శాంతి,స్వేచ్ఛ మార్గాలను చూపుతూ తన బోధనల ద్వారా మానవాళికి తెలియజేసిన దేవుడు ఏసుక్రీస్తు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోంగల్ల హరినాథ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల జగన్, గూడూరు సిద్దు గౌడ్,బాల్ శివ రెడ్డి,బాల్ రెడ్డి,విశాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫాతిమాపూర్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



- పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,దేవేందర్ యాదవ్,ఎమ్మె సత్యనారాయణ

**సి కె న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 25**
క్రీస్తు బోధనలు ఆకర్షనీయమైనవి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ ఫాతిమాపూర్ చర్చిలో ఫాదర్ సైమన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..క్రీస్తు బోధనలు ఆచరణీయమని అహింసా విధానం సమాజంలో శాంతి సామరస్యాలకు ప్రతీక అని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు అనునిత్యం అనుసరించదగిన మార్గదర్శకాలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,దేవేందర్ యాదవ్,ఎమ్మె సత్యనారాయణ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ ఎంపిటిసిలు జగన్మోహన్ రెడ్డి,రాజేందర్ గౌడ్,కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్,పిర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్,అనిత శ్రీనివాస్ గౌడ్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య, మాజీ వార్డ్ సభ్యులు అల్బిన్ రెడ్డి,యువ నాయకుడు శివ చారి,చర్చి కౌన్సిల్ దిలీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రావు,రమేష్, బాలయ్య యాదవ్,సిటీ కేబుల్ వెంకటేష్,మర్రెడ్డి,జైపాల్ రెడ్డి, జోసఫ్ రెడ్డి,లౌర్దు రెడ్డి,ఆరోగ్య రెడ్డి,శాంసన్ రెడ్డి,బాల్ శివ రెడ్డి,బాల్రెడ్డి,భాస్కర్ రెడ్డి,మతీయ్స్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,చిన్నపరెడ్డి,ప్రతాప్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లంబయ్యగుట్ట శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై రవీందర్ యాదవ్



**సి కే న్యూస్ షాద్ నగర్ : డిసెంబర్ 25**
కేశంపేట మండలం వేములనర్వ గ్రామ పంచాయతీ పరిధిలోని లంబయ్యగుట్ట శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా, కనుల విందుగా కొనసాగింది. స్వామి వారి జాతర మహోత్సవంలో భాగంగా కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించామని దేవాలయ పండితులు తెలిపారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ యువ నాయకుడు వై రవీందర్ యాదవ్ కళ్యాణోత్సవం లో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పొందారు. ప్రతి యేటా శ్రీ వేణుగోపాల స్వామి జాతరను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుందని, సమీప గ్రామాల భక్తులకు వేణుగోపాల స్వామి పై అమిత భక్తి ఉంటుందని, కొంగుబంగారంగా కొలుస్తారని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ వైస్ ఎంపీపీ అనురాధ పర్వత్ రెడ్డి మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, లక్ష్మీనారాయణ, జమాల్ ఖాన్, భూపాల్ రెడ్డి, చంద్రయ్య, యాదయ్య, రమేష్ యాదవ్, కటికె రమేష్, కార్తీక్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరీ, సోదరీమణులందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు

**మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి**

**అన్నమయ్య జిల్లా పీలేరు సి కే న్యూస్**
పీలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి క్రిస్మస్ పర్వదినం సందర్భంగా విజయవాడ బందర్ రోడ్ లోని మదర్ తెరిస్సా కు సంబంధించిన నిర్మల హృదయ భవన్ నందు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ చాలా పవిత్రమైనదిని అన్నారు.బిప్రేమ పూర్వకమైన శాంతియుత సమాజాన్ని నెలకొల్పడానికి తన రక్తాన్ని చిందించి, తన పేరుతో ఒక శకానికి నాంది పలికిన క్రీస్తు చరిత్ర పవిత్రం. కరుణామయుడైన యేసు దీవెనలు మీ ఇంటిల్లిపాదికీ లభించాలని కోరుకుంటూ, క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని అనాథ పిల్లలకు బిస్కెట్లు, పండ్లు పంచిపెట్టారు.

# చిలకలూరిపేటలో అన్ని సదుపాయాలు కలిపించేలా చర్యలు తీసుకోవాలి. ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట సి కే న్యూస్**
పట్టణంలోని కళామందిర్ సెంటర్లో బస్ షెల్టర్ ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు పుల్లారావు క్రిస్మస్ పండుగ నాడు ప్రయాణికుల సౌకర్యార్థం పట్టణంలోని కళామందిర్ సెంటర్లో బస్ షెల్టర్ ను మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక శుభదినాన ప్రజలకు, ముఖ్యంగా ఆర్టీసీ ప్రయాణికులకు ఉపయోగపడే బస్ షెల్టర్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మున్సిపాలిటీ స్థలంలో స్థానిక తెదేపా సీనియర్ నాయకులు గోపతోటి అన్నారావు వారి మనవరాలు ఆమె భర్త మహేశ్ లు (వింజనంపాడు వాస్తవ్యులు) నిర్మాణం చేపట్టి, ప్రయాణికులు కూర్చోవడానికి అవసర మైన బెంచీలు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. ప్రయాణికులు బస్ షెల్టర్ ను సద్వినియోగం చేసుకోవాలని, పరిశుభ్రంగా ఉంచి వినియోగించుకోవాలని మాజీ మంత్రి సూచించారు. అదే విధంగా త్వరలోనే చిలకలూరిపేట పట్టణ ప్రజలకోసం ఫుడ్ స్ట్రీట్ అందుబాటులోకి తీసురానున్నట్టు ఆయన చెప్పారు. హైదరాబాద్, విజయవాడ మహానగరాల మాదిరే ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన స్థలాన్ని మున్సిపల్ మరియు పోలీస్ విభాగాలు ఎంపిక చేయాలని పుల్లారావు సదరు శాఖల అధికారులను ఆదేశించారు. ఫుడ్ స్ట్రీట్ లో స్టాల్స్ ఏర్పాటు చేసే



నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా పట్టణ ప్రజలకు రుచికరమైన, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని మాజీ మంత్రి తెలిపారు.

# పారితోషికంలో నంబర్ -1 దేశీ హీరోయిన్?



కరిష్మా తన్నా చిక్ మరియు స్టైలిష్ లుక్స్

భారతదేశం లో అత్యంత భారీ పారితోషికం అందుకునే కథానాయిక ఎవరు దీపిక- ఆలియా- కత్రిన-కంగన-ఐశ్వర్యారాయ్- అనుష్క శర్మ - సమంత.. వీళ్లలో ఎవరు? గెస్ చేయగలరా? ఒక వేళ వీళ్లు కాకుంటే ఎవరు ఈ ప్రశ్నకు సమాధానం- ప్రియాంక చోప్రా. ప్రపంచం లోని అతిపెద్ద చలనచిత్ర పరిశ్రమల లో ఒకటి బాలీవుడ్. ఈ పరిశ్రమ ప్రతిభావంతులైన నటీనటుల ను నిరంతరం ఉత్పత్తి చేస్తూనే ఉంది. నిజాని కి ఇతర ప్రాంతీయ భాషల తో పోలిస్తే.. బాలీవుడ్ నటీనటుల ఫీజులు చాలా ఎక్కువ. వారిలో కొందరు స్టార్లు ఒక్కో ప్రాజెక్ట్ కి కోట్లు ఆర్జిస్తుండగా.. సహాయ నటులు లక్షల్లో డబ్బు సంపాదిస్తారు. 2023లో అత్యధిక పారితోషికం పొందిన భారతీయ నటీమణుల జాబితా ను పరిశీలిస్తే ఈ జాబితా లో భారతీయ నటి కం అమెరికా కోడలు పేరు హైలైట్ గా నిలిచింది.



### ప్రియాంక చోప్రా జోనాస్

IMDb ప్రకారం.. ప్రియాంక చోప్రా జోనాస్ ఒక్కో సినిమా/సిరీస్ కు రూ. 15 కోట్ల నుండి రూ. 40 కోట్లు వసూలు చేస్తోంది. బాలీవుడ్ లో అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న సమయం లోనే పీసీ అకస్మాత్తుగా హాలీవుడ్ కి వెళ్లిపోయింది. ఇక్కడ తన పై కుట్రలు చేయడంతో ఒక కొత్త దారిని వెతుక్కుంది. ఇటీవల ఈ విషయాలన్నిటినీ మీడియా వేదికగా బహిర్గతం చేసింది పీసీ. హాలీవుడ్ లో పలు సినిమాలు సహా వెబ్ సిరీస్ లలోను నటిస్తోంది. సిటాడెల్ సిరీస్ లో నటించినందు కు పీసీ భారీ ప్యాకేజీ అందుకుందని సమాచారం.

### దీపికా పదుకొనే

పద్మావత్ సినిమాతో 600 కోట్ల క్లబ్ నాయికగా సత్తా చాటింది దీపిక పదుకొనే. ఈ బ్యూటీ 5 జనవరి 1986న జన్మించారు. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటీమణులలో ఒకరిగా వెలుగొందుతోంది. ఒక్కో సినిమాకు రూ. 15 కోట్ల నుండి రూ. 30 కోట్లు తీసుకుంటోంది. ప్రభాస్ సరసన నటిస్తున్న పాన్ ఇండియన్ సినిమా 'ప్రాజెక్ట్ కె' కోసం 20కోట్లు డిమాండ్ చేసిందన్న సమాచారం ఉంది.

### కంగనా రనౌత్

క్వీన్ స్టార్ కంగనా రనౌత్ ఒక్కో సినిమాకు రూ.15 కోట్ల నుంచి రూ.27 కోట్లు వసూలు చేస్తూ దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటీమణుల్లో ఒకరి గా గుర్తింపు పొందింది. అయితే ఇటీవల తలైవి- ధడక్ లాంటి ఫ్లాప్ సినిమాల తో రేసు లో వెనకబడింది. ఎమర్జెన్సీ సినిమా ని స్వీయనిర్మాణంలో రూపొందిస్తున్న కంగన తిరిగి ఈ మూవీ తో క్రేజీ కంబ్యాక్ సాధ్యమవుతోందని కలలు కంటోంది.

### కత్రినా కైఫ్

జిందగీ నా మిలేగీ దొబారా స్టార్ కత్రినా కైఫ్ భారతదేశంలో అత్యంత విజయవంతమైన నటీమణులలో ఒకరు. మల్లీశ్వరి చిత్రంతో టాలీవుడ్ కి సుపరిచితమైన ఈ భామ బాలీవుడ్ అగ్ర నాయికగా నేటి కీ హవా సాగిస్తోంది. %×వీణఎ% ప్రకారం కత్రిన ఒక్కో సినిమాకు 15 కోట్ల నుండి 21 కోట్ల రూపాయలు తీసుకుంటుంది.

### ఆలియా భట్

2014 నుండి ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ 100 జాబితా లో కనిపించిన యువనటి ఆలియా భట్. రణ్బీర్ కపూర్ ను వివాహం చేసుకున్న అలియా భట్ ఒక్కో సినిమా కు 10 కోట్ల నుండి 20 కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తుంది. ఆర్.ఆర్.ఆర్ తో టాలీవుడ్ కి పరిచయమైంది.

### అనుష్క శర్మ

%×వీణఎ% నివేదిక ప్రకారం.. అనుష్క శర్మ ఒక సినిమాకు 8 కోట్ల నుండి 12 కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తుంది. నటి నిర్మాతగా వ్యాపారవేత్తగా సత్తా చాటుతున్నా అనుష్క శర్మ టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. ఒక బిడ్డ పుట్టాక సంసార జీవనాన్ని బ్యాలెన్స్ చేస్తూ సినిమాల్లో నటిస్తోంది.

### ఐశ్వర్య రాయ్ బచ్చన్

బాలీవుడ్లో అత్యంత విజయవంతమైన నటీమణులలో ఒకరైన ఐశ్వర్యరాయ్ బచ్చన్ ఒక్కో సినిమాకు రూ.10 కోట్లు తీసుకుంటుంది. పెళ్లి తర్వాత ఐష్ కెరీర్ ఎందుకనో ఆశించిన స్థాయిలో లేదు. చాలా ఫ్లాపుల్ని ఎదుర్కొని రేసు లో పూర్తిగా వెనకబడింది. ఇటీవలే మణిరత్నం పొన్నియన్ సెల్వన్ ఫ్రాంఛైజీలో నటించి తిరిగి నటిగా గొప్ప గుర్తింపు తెచ్చుకుంది.

### నయనతారజి

నయనతార దక్షిణ భారత ఇండస్ట్రీలో అత్యంత ప్రజాదరణ పొందిన మేటి కథానాయిక. తలైవి గా అభిమానం అందుకుంది. షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్'లో నటిస్తూ ఉత్తరాదినా హాట్ టాపిక్ గా మారింది. నయనతార ఒక్కో సినిమా కు 2 కోట్ల నుంచి 10 కోట్ల వరకు తీసుకుంటుంది.

### సమంత రూత్ ప్రభు

సమంతా రూత్ ప్రభు ప్రధానంగా తెలుగు - తమిళ చిత్ర పరిశ్రమలలో పనిచేస్తుంది. ఫ్యామిలీమ్యాన్ వెబ్ సిరీస్ ఘనవిజయంతో అంతా మారింది. ప్రస్తుతం బాలీవుడ్ చిత్రాలకు సంతకాలు చేస్తోంది. పారితోషికం ఒక్కో సినిమా/సిరీస్కు రూ.3 కోట్ల నుంచి రూ.8 కోట్లు అందుకుంటోంది.

# ఆరెంజ్ బికినీలో మతులు చెడగొడుతోంది



తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటించింది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. తెలుగులో జాదుగాడు, స్పీడున్నోడు లాంటి చిత్రాల్లో నటనకు పేరు తెచ్చుకుంది. %-%ఈడోరకం ఆడోరకం%-%తో మంచు కాంపౌండ్ కి పరిచయమైంది. అలాగే బాలీవుడ్ లో పలుచిత్రాల్లో నటించింది. ఇంద్రజిత్ అనే తమిళ చిత్రంలోనూ నాయికగా నటించింది. కానీ సౌత్ లో ఆశించిన మైలేజ్ రాలేదు. కొంతకాలం టీవీ సీరియళ్లతోను బిజీ అయింది. హిందీలో హరహర మహదేవ్ సీరియల్ తో సోనారిక నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ లో వెండితెరపైనా నటిస్తోంది. నటిగా కెరీర్ మాట అటుంచితే ఇంతకుముందే ఈ బ్యూటీ తన ప్రియుడు వికాష్ పరాషార్ తో నిశ్చితార్థం చేసుకుంది. ఎనిమిదేళ్ల పాటు డేటింగ్ తర్వాత ఈ జంటకు నిశ్చితార్థం అయింది. మరోవైపు సోనారిక సోషల్ మీడియాల్లోను స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా బికినీ బీచ్ యాత్రలో ఉన్న సోనారిక అందమైన ఫోటోలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. వీటిలో ఆరెంజ్ బికినీలో వీడియో షూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. తన భర్తతో కలిసి అందమైన వెకేషన్ ని ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు వైరల్ అయ్యాయి. అయితే ఈ ఫోటోగ్రాఫ్ తో పాటు క్యాప్షన్ కూడా ఆకట్టుకుంటోంది. వికాస్కి సోనారికతో పెళ్లయిన ఫీలింగ్ ఉంటే? అని ప్రశ్నించగా... %--% నాకు పెళ్ళైనట్లు అనిపిస్తుంది%--% అని అన్నాడు. పెళ్లి జీవితాన్ని ఫీలవుతున్నావా? అని ప్రశ్నించగా, %-%కొంచెం%-% అని అన్నాడు అతడు. మొత్తానికి పెళ్లితో పని లేకుండా లివిన్ రిలేషన్ షిప్ లో లవ్ లైఫ్ ని కొనసాగించేయడం ఆనందంగా ఉందని ఈ జంట ధృవీకరిస్తోంది. సోనారిక స్లైస్-ఆఫ్-లైఫ్ %బు% సిరీస్ %-%నో కిడ్డింగ్%-%లో నటించిన సోనారిక ... కరణ్ (రజ్దాన్) సర్ చిత్రం హిందుత్వ లోను నటించింది.



షామా సికిందర్ యొక్క అధునాతన పోజులు